www.eenadupratibha.net

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ఐక్యరాజ్య సమితికి ఎన్నో ప్రధాన కార్యదర్శిగా ఆంటోనియో గుటెరస్ ఇటీవల నియమితులయ్యారు?

1) 8వ 2) 9వ 3) 10వ 4) 11వ

**2.** 2016, డిసెంబరులో భారత్‌లో పర్యటించిన జోకో విడోడో ఏ దేశానికి అధ్యక్షుడు?

1) ఇండోనేషియా 2) సింగపూర్ 3) స్విట్జర్లాండ్ 4) స్వీడన్

**3.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించిన గణాంకాల ప్రకారం దేశంలో 103.8 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఉన్నాయి.

బి) కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో 7.4 కోట్ల మొబైల్ కనెక్షన్లు ఉన్నాయి.

సి) దేశంలో అత్యధికంగా మొబైల్ కనెక్షన్లు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి.

1) ఎ మాత్రమే సరైంది 2) ఎ, బి మాత్రమే సరైనవి

3) ఎ, బి, సి సరైనవి 4) బి, సి మాత్రమే సరైనవి

**4.** 2016, డిసెంబరులో 'ఎకనామిక్ టైమ్స్ ఆసియా వ్యాపారవేత్తల సమ్మేళనం – 2016' ను ఎక్కడ నిర్వహించారు?

1) దిల్లీ 2) సింగపూర్ 3) కౌలాలంపూర్ 4) టోక్యో

**5.** ఏ దేశంలోని కుర్రం తాంగి డ్యాం ప్రాజెక్టు మొదటి దశ అయిన కైతువియర్ ఆనకట్ట నిర్మాణానికి అమెరికా 850 కోట్ల రూపాయల ఆర్థిక సాయాన్ని ప్రకటించింది?

1) నేపాల్ 2) బంగ్లాదేశ్ 3) మాల్దీవులు 4) పాకిస్థాన్

**6.** లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) నూతన ఛైర్మన్‌గా 2016, డిసెంబరులో ఎవరు నియమితులయ్యారు?

1) ఆర్.కె.త్యాగి 2) ఎల్.పి.సింగ్ 3) వసంత్ సేన్ 4) వి.కె.శర్మ

**7.** ఐసీసీ 2016 మహిళల క్రికెట్ మేటి జట్టులో స్థానం పొందిన భారత బ్యాట్స్‌వుమన్?

1) స్మృతి మంధన 2) మిథాలీరాజ్ 3) ఝులన్ గోస్వామి 4) రాజేశ్వరి గైక్వాడ్

**8.** గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో, పని దినాల కల్పనలో 2016, డిసెంబరు 9 నాటికి దేశంలో తొలి మూడు స్థానాల్లో నిలిచిన రాష్ట్రాల సరైన వరుసను గుర్తించండి..

1) తమిళనాడు, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ 2) రాజస్థాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్

3) ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు 4) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, రాజస్థాన్

**9.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మేయర్‌ల గౌరవ వేతనాన్ని రూ.14 వేల నుంచి ఎంతకు పెంచింది?

1) రూ.25 వేలు 2) రూ.30 వేలు 3) రూ.50 వేలు 4) రూ.60 వేలు

**10.** అమెరికా కాలిఫోర్నియా రాష్ట్రంలోని కుపెర్టినో నగరానికి మేయర్‌గా ఎన్నికైన తొలి భారతీయ అమెరికన్ మహిళను గుర్తించండి.

1) శ్రీలతా షిండే 2) వాణీ విశ్వనాథన్

3) సవితా వైద్యనాథన్ 4) వీణా కృష్ణన్

**11.** 'ఇందిరా గాంధీ శాంతి బహుమతి – 2015' ను ఇటీవల ఏ సంస్థకు ప్రదానం చేశారు?

1) యూపీయూ 2) ఐటీయూ 3) ఐఎల్ఓ 4) యూఎన్‌హెచ్‌సీఆర్

www.eenadupratibha.net

**12.** దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం 2వ, 3వ స్నాతకోత్సవాల కార్యక్రమాన్ని 2016, డిసెంబరులో ఏ నగరంలో నిర్వహించారు?

1) హైదరాబాద్ 2) దిల్లీ 3) విశాఖపట్నం 4) బెంగళూరు

**13.** జూనియర్ హాకీ ప్రపంచ కప్ – 2016 విజేత?

1) బెల్జియం 2) ఆస్ట్రేలియా 3) పాకిస్థాన్ 4) భారత్

**14.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ప్రపంచ సుందరి – 2016 కిరీటాన్ని స్టెఫానీ డెల్ వాలె (ప్యూర్టోరికో) గెలుచుకుంది.

బి) తొలి రన్నరప్‌గా యరిట్జా రెయస్ (డొమినికన్ రిపబ్లిక్), రెండో రన్నరప్‌గా నటాషా మాన్యుయెలా (ఇండోనేషియా) నిలిచారు.

సి) ఈ పోటీలు రష్యాలో జరిగాయి.

1) ఎ మాత్రమే సరైంది 2) ఎ, బి మాత్రమే సరైనవి

3) ఎ, సి మాత్రమే సరైనవి 4) పై మూడు సరైనవే

**15.** దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన జాతీయ గిరిజన కార్నివాల్‌ను 2016, అక్టోబరులో ప్రధాని మోదీ ఎక్కడ ప్రారంభించారు?

1) దిల్లీ 2) ముంబయి 3) చెన్నై 4) అహ్మదాబాద్

**16.** 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్)'ను ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి ఇటీవల కేంద్రం ఆమోదం తెలిపింది?

1) కర్ణాటక 2) ఒడిశా 3) గుజరాత్ 4) పశ్చిమ్ బంగ

**17.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ప్రపంచ ఆర్థిక నివేదిక (డబ్ల్యూఈఎఫ్) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పురుషుల కంటే మహిళలే ఎక్కువగా పనిచేస్తారు.

బి) మహిళలు ఏడాదిలో సరాసరి 39 రోజులపాటు ఎక్కువగా పనిచేస్తారు.

సి) భారతదేశంలో మహిళలు ఏడాదిలో సరాసరి 50 రోజులపాటు అధికంగా పనిచేస్తారు.

1) ఎ మాత్రమే సరైంది 2) ఎ, బి మాత్రమే సరైనవి

3) ఎ, సి మాత్రమే సరైనవి 4) పై మూడూ సరైనవే

**18.** ఇండో టిబెటన్ సరిహద్దు పోలీస్ (ఐటీబీపీ) 55వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహించారు?

1) అక్టోబరు 22 2) అక్టోబరు 24 3) అక్టోబరు 16 4) అక్టోబరు 28

**19.** 2016, అక్టోబరు 28న ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో లింగాయపాలెం, రాయపూడి గ్రామాల మధ్య ప్రభుత్వ భవనాల సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన చేసినవారిని గుర్తించండి.

1) ప్రధాని నరేంద్ర మోదీ 2) ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ

3) హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 4) రక్షణ మంత్రి మనోహర్ పారికర్

**20.** కామన్వెల్త్ సచివాలయం నిర్వహించిన సర్వే ప్రకారం ప్రపంచ యువజన అభివృద్ధి సూచీ – 2016లో భారత్ ర్యాంకు?

1) 113 2) 123 3) 133 4) 143

**21.** అత్యంత వినాశకర ప్రతిష్ఠాత్మక సాతాన్ – 2 (ఆర్ఎస్ – 28 సార్మాట్) బాలిస్టిక్ క్షిపణి తొలి చిత్రాలను 2016, అక్టోబరులో ఏ దేశం విడుదల చేసింది?

1) అమెరికా 2) రష్యా 3) చైనా 4) జపాన్

**22.** ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన అయిదు వన్డేల సిరీస్‌ను టీమిండియా ఎంత తేడాతో సొంతం చేసుకుంది?

1) 5 – 0 2) 4 – 1 3) 4 – 0 4) 3 – 2

**23.** 2016, నవంబరులో ఎక్స్‌రే పల్సార్ నేవిగేషన్ శాటిలైట్ (ఎక్స్‌పీఎన్ఏవీ – 1) అనే ఉపగ్రహాన్ని ఏ దేశం ప్రయోగించింది?

1) ఉత్తర కొరియా 2) చైనా 3) జపాన్ 4) రష్యా

**24.** పొగాకు నియంత్రణపై కార్యాచరణ సదస్సు (ఎఫ్‌సీటీసీ) 'కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్' ఏడో దఫా సమావేశాన్ని 2016, నవంబరులో ఎక్కడ నిర్వహించారు?

1) దిల్లీ 2) చెన్నై 3) హైదరాబాద్ 4) విశాఖపట్నం

**25.** అంతర్జాతీయ హాకీ సంఘం అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన భారతీయుడు ఎవరు?

1) కృపాల్ సింగ్ 2) అశోక్ ఛత్వార్ 3) సురేష్ చద్దా 4) నరిందర్ బత్రా

**26.** ఏడాదికి ఎన్ని డాలర్లు మాత్రమే జీతం తీసుకుంటానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు?

1) ఒక డాలరు 2) పది డాలర్లు 3) యాభై డాలర్లు 4) వంద డాలర్లు

**27.** 2016లో పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన రోజు?

1) నవంబరు 8 2) నవంబరు 12 3) నవంబరు 16 4) నవంబరు 20

**28.** ఆక్స్‌ఫర్డ్ సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం బ్రిటన్‌లోని భారతీయుల్లో అత్యధికంగా వినిపించే ఇంటి పేరు?

1) పటేల్ 2) చక్రవర్తి 3) తివారీ 4) దేశాయ్

**29.** కేంద్ర వ్యవసాయ శాఖ ఇటీవల వెల్లడించిన గణాంకాల ప్రకారం దేశంలోని వ్యవసాయ కుటుంబాల సగటు ఆదాయం?

1) రూ.3426 2) రూ.4426 3) రూ.5426 4) రూ.6426

**30.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించడంలో దేశంలోని 500 నగరాల్లో రెండు తెలుగు నగరాలు తొలి పది స్థానాల్లో నిలిచాయి.

బి) ఈ జాబితాలో హైదరాబాద్ మూడో స్థానం, తిరుపతి తొమ్మిదో స్థానంలో నిలిచాయి.

సి) ఈ జాబితాలో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీగఢ్ తొలి స్థానంలో నిలిచింది.

1) ఎ మాత్రమే సరైంది 2) ఎ, బి మాత్రమే సరైనవి

3) ఎ, సి మాత్రమే సరైనవి 4) పై మూడూ సరైనవే

**31.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) అమెరికన్ రచయిత పాల్ బియాట్టీకి 2016 సంవత్సరం మాన్ బుకర్ పురస్కారం లభించింది.

బి) ఈ పురస్కారాన్ని పొందిన రెండో అమెరికన్ రచయితగా ఈయన నిలిచారు.

సి) ఈయన రాసిన నవలలు 'స్లంబర్ లాండ్', 'టఫ్'.

1) ఎ మాత్రమే సరైంది 2) ఎ, బి మాత్రమే సరైనవి

3) ఎ, సి మాత్రమే సరైనవి 4) పై మూడూ సరైనవే

**32.** కేంద్రం ఇటీవల వెల్లడించిన గణాంకాల ప్రకారం 2015 – 16 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ఎంత మొత్తం రుణం బకాయి పడింది?

1) రూ.11,329 కోట్లు 2) రూ.12,329 కోట్లు

3) రూ.13,329 కోట్లు 4) రూ.14,329 కోట్లు

**33.** అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకుల వార్షిక సమావేశాలను 2016 అక్టోబరులో ఎక్కడ నిర్వహించారు?

1) వాషింగ్టన్ 2) ప్యారిస్ 3) జెనీవా 4) దావోస్

**34.** ఇటీవల వార్తల్లోకి వచ్చిన టెలికాం సంస్థ 'జియో'కు అధిపతిని గుర్తించండి.

1) అనిల్ అంబానీ 2) రతన్ టాటా 3) సునీల్ మిట్టల్ 4) ముకేష్ అంబానీ

**35.** అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఏ పార్టీకి చెందినవారు?

1) డెమోక్రటిక్ 2) లేబర్ 3) లిబర్టేరియన్ 4) రిపబ్లికన్

**36.** విజయ దశమి పర్వదినాన్ని ఇటీవల దేశవ్యాప్తంగా ఏ రోజున నిర్వహించారు?

1) అక్టోబరు 11 2) అక్టోబరు 13 3) అక్టోబరు 15 4) అక్టోబరు 17

**37.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో బారాషహీద్ దర్గా వద్ద జరిగే రొట్టెల పండగ ప్రసిద్ధ గాంచింది?

1) నెల్లూరు 2) కర్నూలు 3) గుంటూరు 4) విశాఖపట్నం

**38.** థాయ్‌లాండ్ రాజు భూమిబల్ అదుల్యదేజ్ బ్యాంకాక్‌లో 2016లో ఏ రోజున మరణించారు?

1) అక్టోబరు 11 2) అక్టోబరు 13 3) అక్టోబరు 15 4) అక్టోబరు 17

**39.** 2016 నోబెల్ సాహిత్య బహుమతి గ్రహీత బాబ్ డైలాన్ ఏ దేశస్థుడు?

1) జపాన్ 2) చైనా 3) స్విట్జర్లాండ్ 4) అమెరికా

**40.** నౌకా నిర్మాణ రంగంలో నవ్యాంధ్ర ఆసియాకు కేంద్రంగా మారేందుకు ఊతమిచ్చేలా ఏ దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది?

1) జపాన్ 2) రష్యా 3) సింగపూర్ 4) చైనా

**41.** బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సును 2016 అక్టోబరులో ఎక్కడ నిర్వహించారు?

1) బెనాలిమ్ 2) లఖ్‌నవూ 3) కాన్పూర్ 4) గాంధీ నగర్

**42.** ఇరోమ్ చాను షర్మిల ఏ రాష్ట్ర ఉక్కు మహిళగా పేరుగాంచారు?

1) నాగాలాండ్ 2) మేఘాలయ 3) మిజోరాం 4) మణిపూర్

**43.** హ్యాకింగ్‌కు ఆస్కారం లేని సమాచార వ్యవస్థను సాకారం చేసే క్వాంటమ్ ఉపగ్రహాన్ని ప్రపంచంలోనే మొదటిసారిగా ఏ దేశం ప్రయోగించింది?

1) చైనా 2) అమెరికా 3) జపాన్ 4) ఫ్రాన్స్

**44.** యూఎస్ ఓపెన్ – 2016 మహిళల టైటిల్ విజేత?

1) ప్లిస్ కోవా 2) మరియా షరపోవా
3) సెరెనా విలియమ్స్ 4) ఎంజెలిక్ కెర్బర్

**45.** సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయోపరిమితిని ఎంతకు పెంచాలంటూ బీఎస్ బాస్వాన్ కమిటీ సూచించింది?

1) 31 2) 32 3) 33 4) 34

**46.** ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినం?

1) ఆగస్టు 17 2) సెప్టెంబరు 17 3) అక్టోబరు 17 4) నవంబరు 17

**47.** భారత క్రికెట్ జట్టు తన చారిత్రక 500వ టెస్టు మ్యాచ్‌ను కాన్పూర్‌లో ఏ జట్టుతో ఆడింది?

1) ఆస్ట్రేలియా 2) వెస్టిండీస్ 3) ఇంగ్లండ్ 4) న్యూజిలాండ్

**48.** 'సిటిజన్ అండ్ సొసైటీ' పుస్తక రచయిత?

1) రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ
2) ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ
3) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
4) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్

**49.** 'దోమలపై దండయాత్ర' కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు 2016, సెప్టెంబరు 24న ఎక్కడ ప్రారంభించారు?

1) ఏలూరు
2) గుంటూరు
3) నెల్లూరు
4) శ్రీకాకుళం

**50.** 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రతి నెలా ఆకాశవాణిలో జాతిని ఉద్దేశించి మాట్లాడే వారిని గుర్తించండి.

1) ప్రధాని మోదీ
2) రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ
3) ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీ
4) పై ముగ్గురూ

**51.** రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసిన 22 కమిటీల్లో ఒకటైన 'అల్పసంఖ్యాక వర్గాల రక్షణ కమిటీ'కి అధ్యక్షులుగా ఎవరు వ్యవహరించారు?

1) హెచ్.సి. ముఖర్జీ
2) ఫ్రాంక్ ఆంటోని
3) హెచ్.పి. మోదీ
4) జవహర్ లాల్ నెహ్రూ

**52.** మనదేశంలో 'మత నియోజక వర్గాలకు పితామహుడు'గా ఎవరిని పేర్కొంటారు?

1) లార్డ్ మెకాలే
2) లార్డ్ లిట్టన్
3) లార్డ్ మింటో
4) లార్డ్ ఛెమ్స్‌ఫర్డ్

**53.** రాష్ట్రపతిని ఎన్నుకునే ఎన్నికల్లో పాల్గొని, రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానంలో పాల్గొనని వారెవరు?

1) రాష్ట్రాల విధానసభల సభ్యులు
2) రాష్ట్రాల విధాన పరిషత్ సభ్యులు
3) లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన సభ్యులు
4) పార్లమెంటుకు నామినేట్ అయిన సభ్యులు

**54.** ఏ సభలోనూ సభ్యత్వం లేని వ్యక్తి కేంద్రమంత్రి పదవిని చేపడితే ఎన్ని నెలల్లోగా పార్లమెంటుకు ఎన్నిక కాకపోతే తన పదవిని కోల్పోతారు?

1) 3 నెలలు
2) 4 నెలలు
3) 6 నెలలు
4) 7 1/2 నెలలు

**55.** మనదేశంలో సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఏ కమిటీ సిఫార్సుల మేరకు వేరు చేశారు?

1) రాయల్ కమిటీ (1907)
2) ఆక్‌వర్త్ కమిటీ (1924)
3) లీ కమిటీ (1926)
4) థామస్ ఫ్రేజర్ కమిటీ (1909)

**56.** 'న్యాయమూర్తులు చెప్పిందే న్యాయం' (What is Law is what the Judges say) అనే నానుడి ఏ దేశంలో ఉంది?

1) అమెరికా
2) బ్రిటన్
3) దక్షిణాఫ్రికా
4) ఇండియా

**57.** మనదేశంలో రాజకీయ నాయకులు – నేరస్థుల సన్నిహిత సంబంధాలను బహిర్గతపరిచిన కమిటీ ఏది?

1) సతీష్‌చంద్ర కమిటీ
2) నానావతి కమిటీ
3) ఎన్.ఎన్. వోహ్రా కమిటీ
4) కె. సంతానం కమిటీ

**58.** నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ క్యాస్ట్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు 65వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగ భద్రతను కల్పించిన ప్రధానిని గుర్తించండి.

1) వాజ్‌పేయీ
2) వి.పి. సింగ్
3) హెచ్.డి. దేవెగౌడ
4) ఐ.కె. గుజ్రాల్



www.eenadupratibha.net

**59.** భారత రాజ్యాంగ ప్రవేశికకు సంబంధించిన పదాల వరుసను గుర్తించండి.

1) సార్వభౌమ, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర రాజ్యం

2) సార్వభౌమ, సామ్యవాద, గణతంత్ర, లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యం

3) సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, గణతంత్ర ప్రజాస్వామ్య రాజ్యం

4) సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం

**60.** రిజర్వేషన్లకు సంబంధించి, సంపన్న వర్గాలను రిజర్వేషన్ల ప్రక్రియ నుంచి మినహాయించాలని భావించి, క్రిమిలేయర్ వర్గాలను గుర్తించేందుకు 1993లో ఎవరి అధ్యక్షతన ఒక కమిటీని నియమించారు?

1) నందలాల్ మిశ్రా　　2) రామ్‌నందన్ ప్రసాద్

3) జీతూ నాయక్　　4) అనూప్ వాద్రా

**61.** భారత రాష్ట్రపతి ఆర్టికల్ – 331 ప్రకారం లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లను నామినేట్ చేసే విధానాన్ని 2009లో చేసిన ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 2020 వరకు పొడిగించారు?

1) 103వ　　2) 105వ　　3) 107వ　　4) 109వ

**62.** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను ఏ పార్లమెంటరీ కమిటీకి 'స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శిగా' అభివర్ణిస్తారు?

1) ప్రభుత్వ ఖాతాల సంఘం

2) అంచనాల సంఘం

3) ప్రభుత్వ ఉపక్రమాల సంఘం

4) సాధారణ అవసరాల కమిటీ

**63.** పదవీ విరమణ పొందిన హైకోర్టు న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత ఏ పదవిని చేపట్టవచ్చు?

1) సుప్రీంకోర్టులో మాత్రమే న్యాయవాద వృత్తిని చేపట్టాలి

2) న్యాయవాద వృత్తిని ఎక్కడైనా చేపట్టవచ్చు

3) దేశంలో ఎక్కడా న్యాయవాద వృత్తిని చేపట్టకూడదు

4) వారు పనిచేసిన హైకోర్టులో మినహా ఏ కోర్టులో అయినా న్యాయవాద వృత్తిని చేపట్టవచ్చు

**64.** ప్రజాన్యాయస్థానంగా దేన్ని పేర్కొంటారు?

1) లోక్ అదాలత్　　2) లోక్‌పాల్　　3) లోకాయుక్త　　4) సెషన్స్ కోర్టు

**65.** రాష్ట్రస్థాయిలో ఎగువ సభ అయిన విధాన పరిషత్, విధాన సభ (దిగువ సభ) ఆమోదించి పంపిన బిల్లులను తిరస్కరిస్తే ఏమవుతుంది?

1) బిల్లులు వీగిపోతాయి

2) విధానసభ నిర్ణయమే నెగ్గుతుంది

3) విధాన పరిషత్, విధాన సభలతో కూడిన ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు.

4) విధానసభ మరో ఆరునెలల తర్వాత మళ్లీ విధాన పరిషత్‌కు పంపుతుంది.

**66.** అశోక్ మెహతా కమిటీ సిఫార్సు చేసిన రెండు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో భాగంగా అత్యంత కీలక అంచె అయిన 'మండల పరిషత్' వ్యవస్థను అమలు చేసిన తొలి రెండు రాష్ట్రాలను గుర్తించండి.

1) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్　　2) రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్

3) కర్ణాటక, మహారాష్ట్ర　　4) రాజస్థాన్, తమిళనాడు

www.eenadupratibha.net

**67.** ప్రాథమిక హక్కులను సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని, కానీ రాజ్యాంగ మౌలిక స్వరూపం దెబ్బతినకుండా మాత్రమే సవరించాలని, ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు 'మౌలిక స్వరూప' సిద్ధాంతాన్ని ప్రస్తావించింది?

1) బెరుబారి Vs యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (1960)

2) గోలక్‌నాథ్ Vs స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు (1967)

3) కేశవానంద భారతి Vs స్టేట్ ఆఫ్ కేరళ కేసు (1973)

4) ఎస్.ఆర్. బొమ్మై Vs స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసు (1994)

**68.** రాజీవ్ గాంధీ ప్రభుత్వం పార్టీఫిరాయింపులను నిషేధించే లక్ష్యంతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టాన్ని చేసి రాజ్యాంగానికి చేర్చిన షెడ్యూల్‌ను గుర్తించండి.

1) 9వ 2) 10వ 3) 11వ 4) 12వ

**69.** "Voice of voiceless" అనేది దేనికి సంబంధించింది?

1) జాతీయ మహిళా కమిషన్ నిర్వహించే ప్రాంతీయ సమావేశాల పేరు

2) అనాథ బాలల కోసం భారత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం

3) మూగబాలల సంక్షేమం కోసం బృహత్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన వినూత్న కార్యక్రమం

4) సిరియా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తున్న ఉదార కార్యక్రమం

**70.** ప్రాథమిక హక్కుల రక్షణ కోసం ఆర్టికల్ – 32 ప్రకారం సుప్రీంకోర్టు, ఆర్టికల్ – 226 ప్రకారం హైకోర్టులు ఏ రిట్‌ను జారీ చేస్తాయి?

1) హెబియస్‌కార్పస్, మాండమస్ 2) ప్రొహిబిషన్, సెర్షియోరరీ

3) కోవారెంటో 4) ప్రైవసీ

**71.** ఆర్టికల్ – 17 ప్రకారం అస్పృశ్యత నేరం. ఈ ఆర్టికల్‌ను అమలు చేసేందుకు భారతప్రభుత్వం రూపొందించిన చట్టం ఏది?

1) అస్పృశ్యత నేరనిషేధ చట్టం – 1955 2) అస్పృశ్యత పరిరక్షణ చట్టం – 1955

4) పౌరహక్కుల పరిరక్షణ చట్టం – 1956 4) పౌరహక్కుల నేర నిషేధ చట్టం – 1966

**72.** భారత రాజ్యాంగం ప్రకారం అత్యధిక హోదా ఉన్న మంత్రులను గుర్తించండి.

1) కేబినెట్ మంత్రులు 2) డిప్యూటీ మంత్రులు

3) స్వయం ప్రతిపత్తి ఉన్న సహాయ మంత్రులు 4) మంత్రివర్గ సహచరులందరూ సమానమే

**73.** రాజ్యసభ సభ్యులకు ప్రాతినిధ్యం లేని పార్లమెంటరీ కమిటీని గుర్తించండి.

1) అంచనాల సంఘం 2) జీతభత్యాల కమిటీ

3) ప్రభుత్వ ఖాతాల సంఘం 4) ప్రభుత్వ ఉపక్రమాల సంఘం

**74.** ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో, ఓటర్లలో చైతన్యాన్ని తీసుకురావడానికి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తున్నారు?

1) జనవరి 5 2) జనవరి 15

3) జనవరి 25 4) జనవరి 31

**75.** జిల్లాపరిషత్ నిర్వహించే సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులు కానిది ఎవరు?

1) జిల్లా విద్యాశాఖాధికారి 2) జిల్లాలోని మండలాధ్యక్షులు

3) జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ 4) జిల్లా కలెక్టరు

**76.** పంచాయతీరాజ్ ఎక్స్‌టెన్షన్ చట్టం (PESA) 1996 ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని గ్రామసభకు ఉండే అధికారాలను గుర్తించండి.

1) ప్రభుత్వ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేయడం

2) చిన్న అడవులను, మైన్స్‌ను నియంత్రించడం

3) విలేజ్ మార్కెట్లను నియంత్రించడం

4) పైవన్నీ సరైనవే

**77.** గిలిటిన్ ఓటింగ్ అంటే (మూజువాణి ఓటు)?

1) బిల్లులను సమగ్రంగా చర్చించి ఓటింగ్ నిర్వహించడం

2) పార్లమెంటు సమావేశాల గడువు ముగిసేలోగా బిల్లులన్నింటినీ మూకుమ్మడిగా ఆమోదించడం

3) లోక్‌సభ స్పీకర్ రూలింగ్

4) పార్లమెంటు సమావేశాలు ముగిసిన తర్వాత, మిగిలిన బిల్లులను తర్వాత జరిగే సమావేశానికి బదిలీ చేయడం

**78.** గాడ్గిల్ ఫార్ములా అనేది దేన్ని సూచిస్తుంది?

1) కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు అందజేసే ప్రణాళికా సహాయం

2) కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు అందజేసే ప్రణాళికేతర సహాయం

3) కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు మంజూరు చేసే రుణాలు

4) కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల బడ్జెట్‌లను నియంత్రించడం

**79.** మనదేశంలో రాజ్యసభ (ఎగువసభ)కు డిప్యూటీ ఛైర్మన్‌గా వ్యవహరించని మహిళ ఎవరు?

1) షీలా దీక్షిత్ 2) వయోలెట్ అల్వా 3) ప్రతిభా పాటిల్ 4) నజ్మా హెప్తుల్లా

**80.** అత్యంత వెనుకబడిన గిరిజన సమూహాల (PTG) ప్రగతి కోసం కేంద్ర ప్రభుత్వం "కన్జర్వేషన్ కమ్ డెవలప్‌మెంట్" (CCD) అనే పథకాన్ని ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభించింది?

1) 7వ 2) 8వ 3) 10వ 4) 11వ

**81.** గిరిజన ప్రాంతాలు, తెగల పాలనకు సంబంధించి 6వ షెడ్యూల్‌లో పొందుపరచిన రాష్ట్రాన్ని గుర్తించండి.

1) అసోం, మేఘాలయ 2) మిజోరం 3) త్రిపుర 4) అన్నీ

**82.** శాసనసభలో సభ్యత్వం లేకుండానే ముఖ్యమంత్రి పదవిని చేపట్టి, తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ఓడిపోయి పదవిని కోల్పోయింది ఎవరు?

1) త్రిభువన్ నారాయణ్ సింగ్ 2) శిబూసోరెన్

3) జగదాంబికా పాల్ 4) త్రిభువన్ నారాయణ్ సింగ్, శిబూసోరెన్

**83.** 1984లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని రద్దుచేసి, నాదెండ్ల భాస్కర రావుని ముఖ్యమంత్రిగా నియమించిన గవర్నరు ఎవరు?

1) రాంలాల్ 2) ఖండూభాయ్ దేశాయ్

3) శంకర్ దయాళ్ శర్మ 4) కుముద్ బెన్ జోషి

**84.** గవర్నర్లకు ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన కమిషన్ ఏది?

1) మదన్‌మోహన్ పూంచీ కమిషన్ 2) రాజమన్నార్ కమిషన్

3) సర్కారియా కమిషన్ 4) ఎల్.ఎం. సింఘ్వి కమిషన్

**85.** కేబినెట్ ప్రభుత్వ వ్యవస్థ ఉండే దేశాల్లో ప్రధానమంత్రిని '**ప్రైమస్ ఇంటర్ ప్యారిస్**'గా పేర్కొంటారు. దీని అర్థమేంటి?

1) ప్రధాని సమానుల్లో ప్రథముడు
2) ప్రధాని సమానుల్లో మధ్యముడు
3) ప్రధాని సమానుల్లో సమానుడు
4) ప్రధాని సమానుల్లో చివరివాడు

**86.** భారత ప్రభుత్వానికి అనుకోకుండా ఎదురయ్యే ఖర్చులు, అదనపు ఖర్చుల కోసం ప్రభుత్వం తర్వాత అనుమతి పొందే షరతుపై ఏ ఆదాయ వనరు నుంచి నగదును వెలికితీసి ఖర్చు చేయగలదు?

1) ఎమర్జెన్సీ ఫండ్
2) భారత సంఘటిత నిధి
3) భారత అసంఘటిత నిధి
4) భారత రిజర్వు బ్యాంకు

**87.** ఇందిరాగాంధీ ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించడాన్ని నిరసిస్తూ, తన పదవికి రాజీనామా చేసింది ఎవరు?

1) మొరార్జీ దేశాయ్
2) చరణ్ సింగ్
3) జాన్ మథాయ్
4) షణ్ముక శెట్టి

**88.** కిందివారిలో ఏ ప్రధానమంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డును పొందలేదు?

1) కె. చంద్రశేఖర్
2) డాక్టర్ మన్మోహన్ సింగ్
3) ఐ.కె. గుజ్రాల్
4) అటల్ బిహారీ వాజ్‌పేయి

**89.** భారత రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానాన్ని 14 రోజుల ముందస్తు నోటీసుతో ఏ సభలో ముందుగా ప్రవేశపెట్టాలి?

1) లోక్‌సభ
2) రాజ్యసభ
3) ఏ సభలోనైనా
4) ఏదీకాదు

**90.** సాధారణ బిల్లుల విషయంలో పార్లమెంటు ఉభయసభల మధ్య అభిప్రాయ భేదాలు వస్తే, రాష్ట్రపతి ఏర్పాటు చేసే ఉభయసభల సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) రాష్ట్రపతి
2) అటార్నీ జనరల్
3) లోక్‌సభ స్పీకర్
4) రాజ్యసభ ఛైర్మన్

**91.** రాజ్యాంగంలో నిర్దేశించిన ఆర్టికల్ 79 ప్రకారం పార్లమెంటు అంటే?

1) లోక్‌సభ + రాజ్యసభ
2) లోక్‌సభ + రాజ్యసభ + రాష్ట్రపతి
3) లోక్‌సభ + రాజ్యసభ + అటార్నీ జనరల్
4) లోక్‌సభ + రాజ్యసభ + ప్రధానమంత్రి

**92.** మేఘాలయ, మణిపూర్, త్రిపుర హైకోర్టులను 2013లో ప్రారంభించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎవరు?

1) అల్తమస్ కబీర్
2) ఎస్.హెచ్. కపాడియా
3) కె.జి. బాలకృష్ణన్
3) పి. సదాశివం

**93.** భారత ప్రభుత్వం అత్యున్నత న్యాయాధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?

1) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
2) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
3) అటార్నీ జనరల్
3) రాష్ట్రపతి

**94.** ఆర్టికల్ – 131 ప్రకారం సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడం ఏ అధికార పరిధిలోకి వస్తుంది?

1) ప్రాథమిక విచారణ అధికార పరిధి
2) అప్పీళ్ల విచారణ అధికార పరిధి
3) ప్రజాభిప్రాయ నివేదన అధికార పరిధి
4) రాజ్యాంగబద్ధ అప్పీళ్ల విచారణ అధికార పరిధి

**95.** 1997, జులై, 17న ఏర్పడిన జాతీయ న్యాయసేవల అథారిటీ (NALSA) ప్రకారం న్యాయసేవలు పొందేందుకు ఎవరు అర్హులు?

1) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు
2) స్త్రీలు, బాలలు
3) జువెనైల్‌హోమ్‌లో ఆశ్రయం పొందుతున్నవారు
4) పై వారందరూ

**96.** "హక్కులు, విధులు ఒకే నాణానికి ఉన్న ఇరువైపులు" అని ఎవరు పేర్కొన్నారు?

1) హెచ్.జె. లాస్కి  2) రూసో  3) జాన్‌లాక్  4) బి.ఆర్. అంబేద్కర్

**97.** ఆదేశిక సూత్రాల ప్రధాన లక్ష్యం సంక్షేమ రాజ్యాన్ని రూపొందించడం భారత రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను ఏ భాగంలో పొందుపరచారు?

1) 3వ  2) 4వ  3) 5వ  4) 6వ

**98.** అటల్ బిహారి వాజ్‌పేయీ ప్రభుత్వంలో 2002లో నియమించిన రాజ్యాంగ పునఃసమీక్ష కమిషన్‌కు సంబంధించి సరైనదాన్ని గుర్తించండి.

1) ఇది ఎం.ఎన్. వెంకటాచలయ్య అధ్యక్షతన ఏర్పడింది

2) సకాలంలో పన్నులు చెల్లించడానికి ప్రాథమిక విధుల్లో చేర్చాలని సిఫార్సు చేసింది

3) ఈ కమిషన్ ఏర్పాటుపై అప్పటి రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

4) పైవన్నీ సరైనవే

**99.** ఆర్టికల్ – 32లో పేర్కొన్న రాజ్యాంగ పరిహార హక్కును ప్రాథమిక హక్కులకు ఆత్మ, హృదయంగా ఎవరు పేర్కొన్నారు?

1) ఎన్. గోపాలస్వామి అయ్యంగార్  2) జవహర్‌లాల్ నెహ్రూ

3) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్  4) కె.ఎం. మున్షీ

**100.** భారత రాష్ట్రపతి ఆర్టికల్ – 352 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించినప్పటికీ, ప్రాథమిక హక్కుల్లోని ఏ ఆర్టికల్ రద్దు కాదు?

1) ఆర్టికల్ – 19  2) ఆర్టికల్ – 20  3) ఆర్టికల్ – 21  4) ఆర్టికల్స్ – 19, 20

**101.** బ్రిటిష్ పాలనకు పూర్వం దేశంలో వర్తక, వాణిజ్యాలకు ప్రధాన కేంద్రాలు-

ఎ) సూరత్  బి) మీర్జాపూర్  సి) హుబ్లీ  డి) బెంగళూరు

1) ఎ, బి  2) బి, సి  3) ఎ, బి, సి, డి  4) సి, డి

**102.** బ్రిటిష్ 'సంపద దోపిడీ' గురించి అధ్యయనం చేసింది ఎవరు?

1) దాదాభాయ్ నౌరోజీ  2) గోపాలకృష్ణ గోఖలే

3) జోషి  4) అందరూ

**103.** దాదాభాయ్ నౌరోజీ అధ్యయనం ప్రకారం 1868లో దేశ తలసరి ఆదాయం మొత్తం-

1) రూ.144  2) రూ.20  3) రూ.31  4) రూ.85

**104.** భారతదేశంలో బ్రిటిష్ వలస దోపిడీ విధానాల్లో కింది ఏ విధానం లేదు?

ఎ) వర్తక విధానాలు  బి) బ్రిటిష్ పెట్టుబడులను భారత్‌లో పెట్టడం

సి) మేనేజింగ్ ఏజెన్సీ విధానం  డి) పరిపాలనా వ్యయాల చెల్లింపులు

ఇ) నీటిపారుదల కల్పన విధానాలు

1) ఎ, బి, సి, ఇ  2) బి, సి, డి, ఇ  3) సి, డి, ఇ  4) ఇ

**105.** కాకతీయుల కాలంనాటి కింది ఏ ప్రాంతం రత్న కంబళ్లు, మఖ్‌మల్ వస్త్రాలకు ప్రఖ్యాతి గాంచింది?

1) నిర్మల్  2) మోటుపల్లి  3) ఓరుగల్లు  4) గోల్కొండ

**106.** మహల్వారీ విధానంలో శిస్తు వసూలు చేసే గ్రామ పెద్ద-

1) లంబార్‌దార్  2) సుబేదార్  3) జమీందార్  4) బార్‌దార్

**107.** బ్రిటిషర్లు 'భూమి అభివృద్ధి చట్టం'ను ఎప్పుడు చేశారు?

1) 1888 2) 1883 3) 1894 4) 1899

**108.** బ్రిటిష్ పాలనలో భారత్‌లో జరిగిన అనుకూల ప్రభావం-

ఎ) తోటల రంగం బి) మధ్యతరగతి వర్గం సి) తంతి తపాల రంగాల వృద్ధి

1) ఎ, బి 2) బి, సి 3) సి 4) ఎ, బి, సి

**109.** దేశం నుంచి బ్రిటన్‌కు తరలించిన సంపద విలువను దేశీయ కరెన్సీలో మదింపునకు ప్రయత్నించిన తొలి వ్యక్తి ఎవరు?

1) అట్కిన్‌సన్ 2) జె.బి. షా 3) మార్షల్ హీత్ 4) దిన్‌షా వాచా

**110.** ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థ ఏ లక్షణాల సమ్మిళితం?

1) స్థిరమైన ఆర్థిక వ్యవస్థ 2) సామాజిక న్యాయం అందించడం

3) సామాజిక ఆర్థిక అవస్థాపనా అభివృద్ధి 4) అన్నీ

**111.** కిందివాటిలో వాస్తవం కానిదేది?

1) ప్రణాళిక సంఘం ఏర్పాటు – 1950

2) జాతీయ అభివృద్ధి సంఘం – 1952, ఆగస్టు 6

3) ప్రణాళికా అభివృద్ధి విభాగం – 1944

4) బొంబాయి ప్రణాళిక – 1944

**112.** భారత పంచవర్ష ప్రణాళికల లక్షణాలు-

ఎ) ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ప్రణాళిక బి) క్రమబద్ధీకరణ యంత్రాంగం

సి) వికేంద్రీకృత యంత్రాంగం డి) ప్రజాస్వామ్యయుత ప్రణాళిక

1) ఎ, బి 2) బి, సి, డి 3) ఎ, బి, సి, డి 4) సి, డి

**113.** 12వ ప్రణాళిక ప్రధాన లక్ష్యం-

1) సామాజిక న్యాయంతో కూడిన ఆర్థికాభివృద్ధి

2) స్వయం సంవృద్ధితో కూడిన సుస్థిరాభివృద్ధి

3) వేగవంతమైన సుస్థిర, సమ్మిళిత అభివృద్ధి

4) స్వావలంబనతో కూడిన సుస్థిర అల్పాభివృద్ధి

**114.** పంచవర్ష ప్రణాళికల ద్వారా భారత్‌లో జరిగిన మార్పులు-

ఎ) స్థూల మూలధన కల్పనలో క్షీణత

బి) సాంఘిక, ఆర్థిక, అవస్థాపనావృద్ధి

సి) సామాజిక, అభివృద్ధి సేవల్లో హెచ్చుదల

డి) సంస్థాగత, వ్యవస్థాపూర్వక మార్పులు

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) బి, డి 4) ఎ, సి, డి

**115.** పంచవర్ష ప్రణాళికలు కింది ఏ అంశాల్లో విఫలమయ్యాయి?

ఎ) ఆదాయ సమాన పంపిణీ బి) అందరికీ గృహ కల్పన

సి) పేదరిక నిర్మూలన డి) విదేశీ చెల్లింపుల లోటు తగ్గింపు

1) ఎ, బి 2) బి, సి 3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

**116.** భారత ప్రణాళికలు అధికంగా కింది ఏ వ్యూహాలతో ప్రభావితం అయ్యాయి?

ఎ) మహలనోబిస్ వృద్ధి నమూనా
బి) భారీ పరిశ్రమల వ్యూహం
సి) సంపూర్ణ ఉద్యోగిత నమూనా
డి) సాంఘిక లక్ష్యాలు

1) ఎ, బి 2) ఎ, బి, సి, డి 3) బి, సి, డి 4) ఎ, సి, డి

**117.** భారతదేశం ప్రణాళికల్లో అనుసరించిన 'భారీ పరిశ్రమల వ్యూహం'పై ప్రధాన విమర్శ-

1) అసంఘటిత రంగంపై నిర్లక్ష్యం వహించింది
2) నిరుద్యోగిత పెంపు
3) అసమానతల వృద్ధి
4) అన్నీ

**118.** మొదటి ప్రణాళికలో విదేశీ సహాయం వాటా శాతం ఎంత?

1) 10 2) 24 3) 28 4) 13

**119.** భారత్‌లో ప్రణాళికల విజయానికి కారణమయ్యే ప్రధాన సూచనలు ఏవి?

1) లక్ష్యాలు, ప్రాధాన్యాల ప్రత్యేకీకరణ
2) ప్రణాళికా పథకాల మూల్యాంకనం
3) స్వల్పకాల పథకాల అమలు
4) అన్నీ

**120.** కిందివాటిలో 1950 – 51కి సంబంధించిన వాస్తవాలు ఏవి?

ఎ) ఆహార ధాన్యాల ఉత్పత్తి – 50.8 మిలియన్ టన్నులు
బి) ఎగుమతులు – రూ. 606 కోట్లు
సి) అక్షరాస్యత – 18.33%
డి) ఆయుఃప్రమాణం – 32.1%

1) ఎ, బి 2) ఎ, బి, సి, డి 3) సి, డి 4) ఎ, బి, సి

**121.** 2వ తరం ఆర్థిక సంస్కరణల్లో ప్రధాన అంశాలు ఏ రంగానికి చెందినవి?

ఎ) కోశ విధానం
బి) ద్రవ్య విధానం
సి) ధరల విధానం
డి) విదేశీరంగ విధానం

1) ఎ, బి, సి, డి 2) బి, సి 3) సి, డి 4) ఎ, సి, డి

**122.** ఆర్థిక సంస్కరణల్లో ప్రధాన భాగాలు-

ఎ) నిబంధనలు సులభతరం చేయడం
బి) ప్రైవేటు రంగానికి ప్రాధాన్యం పెంచడం
సి) దేశీరంగాన్ని విదేశాలతో ఐక్యం చేయడం
డి) అనుమతులు (లైసెన్స్) తీసుకునే పరిశ్రమల పెంపు

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, సి, డి 4) బి, సి

**123.** ఆర్థిక సంస్కరణలు దేశంలో తెచ్చిన అనుకూల ప్రభావాలు ఏవి?

ఎ) ప్రైవేట్ ప్రాధాన్యాన్ని ముఖ్య రంగాల్లో పెంచడం
బి) ఎఫ్‌డీఐల పెంపు
సి) ద్రవ్యోల్బణ స్థితుల తగ్గింపు

1) బి, సి 2) ఎ, బి, సి 3) ఎ, సి 4) సి

**124.** వ్యవసాయ రంగంపై సరళీకరణ ప్రభావాలు ఏవి?

1) ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంపు
2) వ్యవసాయ రంగ వైవిధ్యీకరణ
3) పూల ఉత్పత్తుల వృద్ధి
4) అన్నీ

**125.** కిందివాటిలో వాస్తవం ఏది?

1) జవహర్ రోజ్‌గార్ యోజన - 1989, ఏప్రిల్ 28
2) ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన - 2000, డిసెంబరు 25
3) అన్నపూర్ణ - 2000, ఏప్రిల్ 1
4) అన్నీ

**126.** సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన (SGRY)కు సంబంధించి కిందివాటిలో వాస్తవాలు ఏవి?

ఎ) వేతన ఉద్యోగిత కల్పన
బి) 2001లో ప్రారంభం
సి) గ్రామాల్లో ఆహార భద్రత
డి) ఆర్థిక, సామాజిక ఆస్తుల సృష్టి

1) ఎ, బి
2) ఎ, బి, సి, డి
3) ఎ, సి, డి
4) సి, డి

**127.** భారత పారిశ్రామికరంగ అభివృద్ధికి ప్రధాన అడ్డంకులు ఏవి?

ఎ) రాజకీయ కారణాలు
బి) అల్ప అవస్థాపన
సి) అల్ప మూలధన కల్పన
డి) అల్ప నైపుణ్య శ్రామికులు

1) ఎ, బి, సి
2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి
4) సి, డి

**128.** పారిశ్రామిక తీర్మానం - 1991లోని ప్రధాన అంశాలు

1) విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం
2) స్థల నిర్ణయ విధానం సరళీకృతం
3) లైసెన్సుల పరిధి తగ్గింపు
4) అన్నీ

**129.** నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 2014, జులై 10
2) 2013, జులై 11
3) 2015, జులై 15
4) 2016, జనవరి 1

**130.** భారత్‌లో చిన్న పరిశ్రమల అభివృద్ధి బ్యాంకు (SIDBI)ను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1990
2) 1982
3) 1955
4) 1999

**131.** పారిశ్రామిక వివాదాలకు ప్రధాన కారణం-

1) వేతనాలు, బోనస్‌ల కోసం డిమాండు
2) పని పరిస్థితుల్లో తేడాలు
3) యాజమాన్యంతో సరైన సంబంధాలు లేకపోవడం
4) అన్నీ

**132.** ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1947
2) 1952
3) 1965
4) 1985

**133.** 'లేబర్ ప్రాబ్లమ్స్ ఇన్ ఇండియన్ ఇండస్ట్రీస్' గ్రంథకర్త ఎవరు?

1) మన్మోహన్ సింగ్
2) పి.వి. రావు
3) వి.వి. గిరి
4) బి.ఆర్. అంబేద్కర్

www.eenadupratibha.net

**134.** దేశంలో భూసంస్కరణల ప్రధాన లక్ష్యం-

1) దోపిడీ నివారణ
2) వనరుల హేతుబద్ధ వినియోగం
3) జీవనస్థితి పెంపు
4) అన్నీ

**135.** వ్యవసాయ రంగానికి సంబంధించి సంస్థాగత పరపతిలో వివిధ అంశాల్లో వాస్తవాలు ఏవి? (2012 – 2013)

1) సహకార సంఘాల వాటా – 18.3%
2) షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకుల వాటా – 71.2%
3) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల వాటా – 10.5%
4) అన్నీ

**136.** వ్యవసాయ శ్రామికుల పేదరికానికి కారణాలు-

ఎ) అల్పసాంఘిక స్థితి
బి) అసంఘటిత
సి) రుణగ్రస్థత ఎక్కువ
డి) రుతుసంబంధ నిరుద్యోగం

1) ఎ, బి, సి, డి
2) ఎ, బి
3) బి, సి
4) సి, డి

**137.** 'నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టం'ను ఎప్పుడు నోటిఫై చేశారు?

1) 2011, సెప్టెంబరు 10
2) 2012, సెప్టెంబరు 10
3) 2013, సెప్టెంబరు 10
4) 2009, సెప్టెంబరు 10

**138.** భారత్‌లో 2014 – 15లో ఆహార సబ్సిడీ విలువ ఎంత?

1) రూ. 85,560 కోట్లు
2) రూ. 68,900 కోట్లు
3) 1.13 లక్షల కోట్లు
4) ఏదీకాదు

**139.** నూతన వ్యవసాయక వ్యూహ కాలం నుంచి ప్రస్తుతానికి (2014 – 15) సగటు సంవత్సర వ్యవసాయ వృద్ధిరేటు శాతం ఎంత?

1) 2.4
2) 4.8
3) 6.0
4) 9.1

**140.** 2014 – 15 కాలానికి సంబంధించి కిందివాటిలో వాస్తవం ఏది? (మిలియన్ టన్నుల్లో)

1) ఆహార ధాన్యాలు – 252
2) నూనె గింజలు – 26.7
3) వరి ఉత్పత్తి – 104.8
4) అన్నీ

**141.** ఆర్థిక సంస్కరణల తర్వాత వ్యవసాయ రంగానికి అధిక కేటాయింపులను ఏ ప్రణాళికలో చేశారు?

1) 7వ
2) 10వ
3) 11వ
4) 12వ

**142.** ప్రాంతీయ సమతౌల్య వృద్ధి ప్రాధాన్యం-

ఎ) ఉద్యోగ అవకాశాల విస్తరణ
బి) సత్వర ఆర్థికాభివృద్ధి
సి) రాజకీయ సుస్థిరత
డి) వనరుల రక్షణ, అభివృద్ధి

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, బి, సి, డి
4) బి, డి

**143.** కిందివాటిలో భారత ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణం ఏది?

1) మిశ్రమ ఆర్థికవ్యవస్థ
2) ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ
3) ప్రణాళికబద్ధ ఆర్థిక వ్యవస్థ
4) అన్నీ

**144.** దేశ ఆర్థిక వ్యవస్థ అభివద్ధి చెందుతున్న వ్యవస్థగా ఉండటానికి కారణాలు-

ఎ) వలస దోపిడీ
బి) పేదరిక విషవలయం
సి) సరిపోని సాంకేతిక విజ్ఞానం
డి) అవినీతి

1) ఎ, బి
2) బి, సి
3) ఎ, బి, సి, డి
4) బి, డి

**145.** 2011 జనాభా లెక్కల ప్రకారం 15 – 60 ఏళ్ల మధ్య ఉన్న జనాభా శాతం-

1) 30.7 2) 60.3 3) 8.6 4) 73

**146.** 'కోర్ సెక్టార్' అనే భావనను ప్రవేశపెట్టిన పారిశ్రామిక తీర్మానం-

1) పారిశ్రామిక తీర్మానం – 1948 2) పారిశ్రామిక తీర్మానం – 1955

3) పారిశ్రామిక తీర్మానం – 1970 4) పారిశ్రామిక తీర్మానం – 1991

**147.** కిందివాటిలో వాస్తవం ఏది?

ఎ) నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలన ప్రకటన – 2011, నవంబరు 4

బి) నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ – 2011

సి) స్టార్టప్ ఇండియా – 2016, జనవరి 16

డి) ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన – 2015

1) ఎ, బి, సి 2) ఎ, బి, డి 3) బి, సి, డి 4) ఏదీకాదు

**148.** ఉక్కు (Steel) రంగంలో సంస్కరణలను ఎప్పుడు ప్రారంభించారు?

1) 1962 2) 1972 3) 1982 4) 1992

**149.** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1911 2) 1919 3) 1935 4) 1920

**150.** జాతీయ విద్యుచ్ఛక్తి విధానం – 2005 ప్రధాన లక్ష్యాలు ఏవి?

ఎ) 2010 నాటికి అన్ని గృహాలకు విద్యుత్

బి) 2012 నాటికి తలసరి విద్యుత్ లభ్యత – 1,000 యూనిట్లకు పెంచడం

1) ఎ వాస్తవం

2) బి వాస్తవం కాదు

3) ఎ, బి వాస్తవాలు

4) ఎ వాస్తవం, బి వాస్తవం కాదు

## సమాధానాలు

1-2; 2-1; 3-2; 4-3; 5-4; 6-4; 7-1; 8-1; 9-2; 10-3; 11-4; 12-3; 13-4; 14-2; 15-1; 16-2; 17-4; 18-4; 19-2; 20-3; 21-2; 22-4; 23-2; 24-1; 25-4; 26-1; 27-3; 28-1; 29-4; 30-4; 31-3; 32-3; 33-1; 34-4; 35-4; 36-1; 37-1; 38-2; 39-4; 40-2; 41-1; 42-4; 43-1; 44-4; 45-2; 46-2; 47-4; 48-2; 49-1; 50-1; 51-1; 52-3; 53-1; 54-3; 55-2; 56-1; 57-3; 58-2; 59-4; 60-2; 61-4; 62-1; 63-4; 64-1; 65-2; 66-1; 67-3; 68-2; 69-1; 70-4; 71-1; 72-4; 73-1; 74-3; 75-1; 76-4; 77-2; 78-1; 79-1; 80-4; 81-4; 82-4; 83-1; 84-3; 85-1; 86-3; 87-1; 88-3; 89-3; 90-3; 91-2; 92-1; 93-3; 94-1; 95-4; 96-1; 97-2; 98-4; 99-3; 100-4; 101-3; 102-4; 103-2; 104-4; 105-3; 106-1; 107-2; 108-4; 109-4; 110-4; 111-4; 112-3; 113-3; 114-2; 115-4; 116-2; 117-4; 118-1; 119-4; 120-2; 121-1; 122-1; 123-2; 124-4; 125-4; 126-2; 127-3; 128-4; 129-3; 130-1; 131-4; 132-2; 133-3; 134-4; 135-4; 136-1; 137-3; 138-3; 139-1; 140-4; 141-2; 142-3; 143-4; 144-3; 145-2; 146-3; 147-1; 148-3; 149-4; 150-3.